ఇంకాస్సేపట్లో తెలవారబోతోంది.
నేటి సూర్యోదయం కొత్త వెలుగులు తీసుకురాబోతోంది.
మనకి మనం వ్రాసుకునే భవిష్యత్తుకు
కొత్తపేజీ తెరుచుకుంటోంది.
జీవన మార్గంలో జరిగిన పొరపాట్లను సరి చేసుకొని,
నగుబాట్లను తగుబాటగా దిద్దుకొంటే గమ్యం చేర్చడానికి
కొత్తమలుపు సిద్ధంగా ఉంది.
ఈఉదయం మనం వేసే కొత్త అడుగుకు
చీకటి తెర తొలగనుంది.
గడచిన కాలం కంటే రాబోవు కాలం ఎంత గొప్పది...!
కొత్త కొత్త  సవాళ్ళు , కొత్త కొత్త పాఠాలు.
మంచి మంచి స్నేహితులు, మధురమైన అనుభూతులు.
కలలు నిజమై కొత్త వెలుగొచ్చిన కళ్ళు,
ఆకళ్ళలోనే మళ్ళీ కొత్త కలలు.
ఆకలలన్నీ నిజం చేసేందుకు
ఇంకో కొత్త సంవత్సరం మనముంగిట నిలవనుంది.
ఆఅందమైన రేపటిని ఇవాళే తయారు చేయాలి.
కాలాశ్వాన్ని ప్రణాళికల కళ్ళెంతో కట్టడి చేసి
ధృఢ నిశ్చయంతో మనముంటే మంచు తెరలను చీల్చి
విజయాన్ని పాదాక్రాంతం చేయడానికి
వెలుగురేఖలు శర వేగంతో వస్తున్నాయి.
అందుకో... !
ఎంతటి దూర ప్రయాణమైనా మొదటి అడుగుతోనే
మొదలవుతుంది.
కొత్తగాలులను గుండెల నిండా పీల్చుకుని
నవ నవోత్సాహంతో నడుం కట్టి పిడికిలి బిగించి
భావి తరాలకు దారిని చూపే ముందడుగెయ్...
కొత్త అడుగెయ్...
వెయ్...
నూతన సంవత్సర శుభాకాంక్షలతో ...
...బెంబి